క్లుప్తంగా

'సద్వినియోగం చేసుకోవాలి'



మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమ శాఖ డీడీ గడ్డెమ్మ

టెక్కలి: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పునశ్చరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖా డీడీ ఆర్.గడ్డెమ్మ సూచించారు. డివిజన్ పరిధిలోని 7 వసతి గృహాల పదో తరగతి విద్యార్థినులకు స్థానిక సమీకృత వసతి గృహంలో పునశ్చరణ తరగతులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలపై విద్యార్థినులు ఎటువంటి భయాందోళన చెందకుండా, ముందస్తు చర్యలుగా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తరగతుల్లో ఏఎస్‌డబ్ల్యూవో డి.వి.ప్రసాద్, హెచ్‌డబ్ల్యూవో విజయలక్ష్మి, హెచ్‌ఎం ఉమా పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధి కంచ్రవీధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ఎస్.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరమ్మతులకు గురైన విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పరిశ్రమల సందర్శనతో విజ్ఞానం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: తరగతి గదిలో బోధనతో పాటు పరిశ్రమల సందర్శనతో విద్యార్థులకు మరింత విజ్ఞానం కలుగుతుందని ఎంఈవో డి.నాగభూషణరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలో భాగంగా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి తర్వాత సాంకేతిక విద్యకు ఉపయోగకరంగా ఉండేందుకు ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పరిశ్రమల సందర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

టెక్కలి రూరల్: మండల కేంద్రంలో మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా సోట్నూరు జగదీష్, గౌరవాధ్యక్షుడిగా దూల వైకుంఠరావు, కోశాధికారిగా రోణంకి విజయ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పాలవలస ధర్మారావు, తమ్మినేని వైకుంఠరావు, బమ్మిడి అరుణ్‌కుమార్, ఎం.కుమారస్వామి, ఎస్.ప్రభావతిలను ఏకగ్రీవంగా న్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా కార్యదర్శి కురమాన దాలయ్య వ్యవహరించారు. నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని తెలియజేశారు.

'పెద్ద' మనసు



మంగా, విజయ్‌కుమార్‌లకు వివాహం జరిపిస్తున్న దృశ్యం

మందస: మండల కేంద్రానికి చెందిన మంగ బెహరా తండ్రి చిన్నప్పుడే మరణించారు. దీంతో తల్లి కూలి పనులు చేసుకుంటూ పోషించింది. అయితే ఇటీవల మంగకు నౌపడా గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ బెహరాతో వివాహం నిశ్చయమైంది. దీంతో ఆ కుటుంబానికి పట్టణానికి చెందిన పెద్దలు అండగా నిలిచారు. ఎంపీటీసీ కంచిబెహరా, పెద్దలు కిల్లంశెట్టి నరేష్, వడ్డి చంద్రశేఖర్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, ఇప్పిలి కేశవరావు(చిట్టి), కిల్లంశెట్టి నాగేశ్వరరావు, వడ్డి జగదీష్, కిల్లంశెట్టి లోకనాథం, మద్ది రమణ, వడ్డి అప్పారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గిన్ని తిరుపతిరెడ్డిలు వివాహానికి అవసరమైన అన్ని ఖర్చులు భరించారు. ఘనంగా వివాహం జరిపించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీంతో స్థానికులు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించండి



ఇచ్ఛాపురం: గ్రాడ్యుయేట్లకు కరపత్రాలు అందజేస్తున్న పిలక రాజలక్ష్మి తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



సంతబొమ్మాళి: మర్రిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి తదితరులు



కంచిలి: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కంచిలి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. ఈ మేరకు మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ సంఘాల ఉద్యోగులతో శనివారం సమావేశం నిర్వహించారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, లడ్డు కేశవ్ పాత్రో, జేసీఎస్ కన్వీనర్ కొనసల సురేష్, గోకర్ణపురం సర్పంచ్ యారాడ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని బావనసాడు, మర్రిపాడు, కె.లింగుడు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.మోహన్‌రెడ్డి, అట్టాడ రాంప్రసాద్, ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, భీమారావు, కె.సతీష్, ఎం.భాస్కర్‌రెడ్డి, కొన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మందస: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎంపీపీ డొక్కరి దానయ్య కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను శనివారం కలిశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, సర్పంచ్ బమ్మిడి ధర్మారావు, ఎంపీటీసీ వాయలపల్లి మాధవరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు బాడ జగన్నాయకులు, కర్రి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 5వ వార్డు తాళ్లభద్రలో వార్డు కౌన్సిలర్ కర్రి మాధవరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శిష్టు గోపి, బడగల బళ్లయ్యనాయుడు, డబ్బీరు నాగు, బమ్మిడి శశి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ.. సుధాకర్ గెలిస్తే విద్యావంతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఆయనతో పాటు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రోణంకి మల్లయ్య, ఎంపీటీసీలు అన్నెపు రామారావు, బి.రామం తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని కేసుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ, కొఠారీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, సర్పంచ్‌లు గుజ్జు ఢిల్లీరావు, పాతిర్ల రాజశేఖరరెడ్డి, దుక్క ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సచివాలయాల కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీ ఎం.చక్రవర్తిరెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, కాళ్ల నారాయణ, మాజీ సర్పంచ్‌లు నీలాపు చంద్రయ్య, బతకల మోహన్‌దాస్, రాంపత్ని చిట్టిబాబు, కొప్పల హేమంత్, బుడత ప్రకాశరావు, ఇసురు తులసీరాం, దుక్క ఆనంద్, పిట్ట విశ్వనాథం భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కోరారు. పట్టణంలోని 12, 13 వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ సాలిన ఢిల్లీ, వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నీలాపు ఢిల్లీ, బుడ్డెపు త్రినాథ్ పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని బెంకిలి, జింకిభద్ర, సోంపేట పంచాయతీల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు పిరియా దేవిక, తామాడ పద్మావతి, శిలగాన భాస్కరరావు, పార్టీ నాయకులు సాహుకారి జానీ, తట్ట షణ్ముఖరావు, అనంత్ పెద్దకోట తదితరులు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు కోరారు. మండలంలోని సీతాపురం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చింతాడ గణపతి, ఎంపీటీసీ బెండి దేవయాని, బెండి ఉదయ్, ధవళ కిరణ్, యండ సింహాచలం, బడ్డ రాజేష్, బొడ్డ బలుసాకు, బలగ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే టెక్కలిలోని ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాసనగర్‌లో జగనన్న సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జి సిగిలిపల్లి మోహన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఎస్.శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ కోరారు. మండలంలోని రాజాం, చినరాజాం, గరుడభద్ర, బాతుపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, బత్తిని లక్ష్మీనారాయణ, తామాడ సరస్వతి, భాస్కరరావు, పిట్ట జోగారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

పలాస: మండలంలో సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, జినగ సీతారామ్, సాగ్ర కామేష్, దువ్వాడ రవి, కొర్ల సంతు, తామాడ మహేష్, ప్రేమ్‌సుందర్, తామాడ మదన్, సాగ్ర తిరుపతిరావు, మచ్చ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: ఎన్నికల కరపత్రాలను అందిస్తున్న ఉదయ్‌కుమార్ తదితరులు



టెక్కలి: సీతాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న చింతాడ మంజు



పలాస: నీలావతిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కాశీబుగ్గ: తాళ్లభద్రలో ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు



మందస: సుధాకర్‌కు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు



సోంపేట: జింకిభద్రలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కవిటి: జగతి సచివాలయ సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

'చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి'



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వజ్రపుకొత్తూరు: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్ఫూర్తి పోలీసు బృందం ఏఎస్ఐ జిన్నారావు సూచించారు. మండలంలోని పూండి-గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా భద్రత-మా బాధ్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ను సాంకేతికత, శాస్త్ర విజ్ఞానం, అభ్యసన సామర్థ్యాలను పెంచుకునేందుకు వాడుకోవాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ నిషేధమని, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా ఫోన్‌చేస్తే నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి బృందం పోలీసులు జీవన్, కుసుమ, మురళి, జంగమయ్య, కళాశాల అధ్యాపకులు వి.వి.రమణమూర్తి, టి.తిరుపతిరావు, రూపుసుందర్, గణేష్, శోభారాణి, భాగ్యవతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీరోడ్డు శ్రీనివాస కూడలి వద్ద శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న వృద్ధురాలు సింహాద్రి గీతమ్మ ఎడమ కాలుపై నుంచి బస్సు వెనుక టైరు వెళ్లడంతో కాలు పూర్తిగా విరిగిపోయింది. వెంటనే స్థానికులు స్పందించి ఎముకల డాక్టర్ చిన్నంనాయుడు వద్దకు ప్రథమ చికిత్స నిమిత్తం తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

చక్రధరుని సేవలో మృదంగ విద్వాన్ 'ఎల్లా'



ఎల్లా వెంకటేశ్వరరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

కవిటి: తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన మృదంగ విద్వాంసుడు డాక్టర్ ఎల్లా వేంకటేశ్వరరావు శనివారం మండలంలోని బెజ్జిపుట్టుగలో వెలసిన చక్రధర పెరుమాళ్ల స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక అర్చకులు ఎల్లా వెంకటేశ్వరరావు దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు పొందల కృష్ణారావు, పొందల శ్రీరాంబాబు, పొందల విజయకృష్ణలు ఎల్లా వేంకటేశ్వరరావు దంపతులకు ఘనంగా పొరసన్మానం చేశారు.

మహిళా విద్యతోనే దేశాభివృద్ధి



మాట్లాడుతున్న న్యాయమూర్తి రాము

సోంపేట: మహిళల విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాము అన్నారు. మహిళా దినోత్సవం వారోత్సవాలు పురస్కరించుకొని బారువ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారిత, మహిళా చట్టాలు, బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సలీంభాషా, అధ్యాపకులు ఎ.స్నేహలత, కె.హేమసుందరరావు, బి.రాంబాబు, కె.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కోటబొమ్మాళి: మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని సీనియర్ అడ్వకేట్లు డి.విజయలక్ష్మి, డి.సరళాకుమారి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ఏపీఎం కె.రాము, న్యాయవాదులు పి.అర్జునరావు, వాన నేతాజీరావు, కె.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సోంపేట: మండలంలోని గొల్లగండి పంచాయతీలో జెమ్స్, కిమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. సుమారు 200 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ నాగం భాస్కరరావు, ఎంపీటీసీ మడ్డు ఈశ్వరావు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక ఇచ్ఛాపురం ఐసీడీఎస్ రూరల్ ఏసీడీపీవోగా వై.లావణ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఈమె కోటబొమ్మాళి మండలం తాత్కాలిక సీడీపీవోగా విధులు నిర్వహించారు. రూరల్‌లో ఏసీడీపీవోగా పనిచేసిన ఇందిరాదేవి ఇచ్ఛాపురం అర్బన్ తాత్కాలిక సీడీపీవోగా బదిలీపై వెళ్లారు.

ట్రాక్టర్ స్వాధీనం

మందస: మండలంలోని తాళ్లగురంటి పంచాయతీ చిన్నకోస్టా గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వై.రవికుమార్ తెలియజేశారు. అంబుగాం గ్రామానికి చెందిన రెల్ల జగదీశ్వరరావు ట్రాక్టర్‌గా గుర్తించామన్నారు. ట్రాక్టర్ సీజ్ చేసి, డ్రైవర్ గౌడ రమేష్‌పై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్పోర్ట్స్ కిట్లు అందజేత

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పలాస-కాశీబుగ్గ లయన్స్ క్లబ్ కాష్యూలాండ్ వనిత విభాగం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్లు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు మల్లా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



శానిటేషన్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 3వ వార్డు పెంటిపద్ర గిరిజన గ్రామంలో శనివారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలోని అన్నివీధుల్లో కాలువలను శుభ్రం చేశారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ బదకల పులిరాజు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రత్యేక శ్రద్ధ చూపాలి'



బుర్రకథ నిర్వహిస్తున్న కళాకారులు

సోంపేట: విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా నాట్య మండలి కళాకారులు విద్యార్థి మేలుకో బుర్రకథను శనివారం ప్రదర్శించారు. విద్యార్థులకు సమాజంపై బాధ్యత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై గౌరవం, ఉన్నత చదువులతో ఉపయోగాన్ని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సర్వే తప్పులు సరిదిద్దుకునే అవకాశం'



భూహక్కు పత్రాలు అందజేస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం రూరల్: ఇటీవల నిర్వహించిన సమగ్ర భూసర్వేలో సంబంధిత రైతు భూమికి సంబంధించి ఎటువంటి తప్పులున్నా వారం రోజుల్లో తమకు తెలపాలని ఎంఆర్ శ్రవణ్‌కుమార్ సూచించారు. మండలంలోని తేలుకుంచిలో రైతులకు తాత్కాలిక హక్కు పత్రాలు శనివారం అందజేశారు. ఇప్పటివరకు గ్రామం పరిధిలో 634 ఎకరాల్లో డ్రోన్‌తో రీసర్వే చేయడం జరిగిందన్నారు. అయితే హద్దులు, సర్వే నంబర్లు, తదితర కాలమ్స్‌లో చేర్పులు, మార్పులపై రైతులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ తవిటినాయుడు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు తోటి కార్మికుడికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్నారు. రత్తకన్న గ్రామానికి చెందిన ఎస్.హిమాంబర్ కొద్దిరోజుల క్రితం పక్షవాతానికి గురవ్వడంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న తోటి కార్మిక యూనియన్ సభ్యులు అతని మందుల ఖర్చుల నిమిత్తం శనివారం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రంగాల శ్రీను, సీహెచ్ కృష్ణరావు, ధర్మారావు, యోగి, కె.శ్రీను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

● ఘన స్వాగతం



ఇండియన్ ఆర్మీలో 26 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన అనంతరం గ్రామానికి వచ్చిన జవాన్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన రోకళ్ల కుమార్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తూ నాయక్ సుబేదార్ హోదాలో రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్వగ్రామానికి చేరుకున్న ఆయనకు ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ నుంచి సన్యాసిపుట్టుగ వరకు పుష్ప వర్షంతో గ్రామంలోకి స్వాగతం పలికి సత్కరించారు.

- ఇచ్ఛాపురం రూరల్

● తప్పిన ప్రమాదం



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీరోడ్డులో శనివారం మధ్యాహ్నం విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. రెండు లైన్ల రోడ్డులో విద్యుత్ తీగలు పడిపోవడంతో వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. దీనివలన ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అనంతరం విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ తీగలు సరి చేశారు.

- కాశీబుగ్గ

● నవధాన్యాలతో భూసారం



మండలంలోని సొండిపూడిలో నవ ధాన్యాలపై ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫాం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నవ ధాన్యాల సాగు-నేలతల్లికి బాగు, రసాయనాలు వద్దు-నవ ధాన్యాలు ముద్దు, నవ ధ్యాన్యాలు వేయండి-భూసారాన్ని పెంచండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిచ్చుల నళిని, వైఎస్సార్‌సీపీ నాయకుడు సీహెచ్ శ్రీనివాసరావు, ఏపీసీఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జి జి.మురళీధరరావు, ఐసీఆర్పీ పి.పద్మనాభం, వీపీఏ జి.మోహనరావు, కె.లక్ష్మణరావు, కె.జె.రామారావు, కృపాసింధు తదితరులు పాల్గొన్నారు.

- మందస